VISAKHAPATNAM PORT AUTHORITY
An ISO 9001, ISO 14001, ISO 45001 Certified & ISPS Compliant Port

RS PANEL REVIEWS PETITION ON CONSERVING DYING REIVERS AT VPA

# రాజ్యసభ సభ్యుల పిటిషన్స్ కమిటి సమీక్ష



సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు, తదితరులు

**విశాఖపట్నం, ఆగస్టు 31 :** రాజ్యసభ సభ్యుడు సుజీత్ కుమార్ అధ్యక్షతన రాజ్యసభ సభ్యుల పిటిషన్స్ కమిటీ పోర్టు అథారిటీ మీటింగ్ హాల్‌లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమీక్షలో విశాఖపట్నం పోర్టు అథారిటీ, హిందూస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మినిస్ట్రీ ఆఫ్ పోర్ట్స్, షిప్పింగ్ అండ్ వాటర్ వేస్, మినిస్ట్రీ ఆఫ్‌స్టీల్, మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్‌మెంట్, గంగా నది పునరుద్ధరణ సంస్థ వంటి పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అడుగంటి పోతున్న నదుల సంరక్షణ, పునరుద్ధరణ పిటిషన్‌పై ఈ సమీక్ష జరిగింది. అనంతరం విశాఖ పోర్టు తరపున చైర్‌పర్సన్ డాక్టర్ అంగముత్తు పోర్టు కార్యకలాపాలు సాధించిన విజయాలు వివరించారు. వరల్డ్ బ్యాంక్ సీపీపీఐ 2023లో విశాఖ పోర్టుకు 19వ ర్యాంక్ కేటాయించిందన్నారు.

# విశాఖపట్నంలో రాజ్యసభ సభ్యుల పిటిషన్స్ కమిటీ సమావేశం



అక్షర శిల్పమ్, ప్రతినిధి – విశాఖపట్నం : రాజ్యసభ సభ్యుడు సుజీత్ సింగ్ అధ్యక్షతన రాజ్యసభ సభ్యుల పిటిషన్స్ కమిటీ , "దేశ వ్యాప్తంగా అడుగంటిపోతున్న నదుల సంరక్షణ మరియు పునరుద్ధరణ" పిటిషన్ పై విశాఖపట్నం పోర్ట్ అథారిటీ విపిఏ లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, ఏ.పి మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏ.పి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఏ.పి అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మినిస్ట్రీ ఆఫ్ పోర్ట్స్, షిప్పింగ్ %డ% వాటర్వేస్, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్, మరియు మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్‌మెంట్, మరియు గంగా నది పునరుద్ధరణ వంటి ప్రధాన సంస్థలు పాల్గొన్నాయి. ఈ సమావేశానికి ఆతిథ్యమిచ్చిన విశాఖపట్నం పోర్ట్ తరపున చైర్ పర్సన్ డాక్టర్ ఎమ్.అంగముత్తు, ఐఎఎస్, పోర్ట్ యొక్క కార్యకలాపాలు మరియు సాధించిన విజయాలను కమిటీకి వివరించారు. వరల్డ్ బ్యాంక్ సిపిపిఐ 2023లో విశాఖపట్నం పోర్ట్ కు 19వ ర్యాంక్ కేటాయించింది. ఈ ర్యాంక్ ను ఏ ప్రాతిపదికన ఇస్తారో అనే విషయాన్ని కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘనతను సాధించిన పోర్ట్ యాజమాన్యాన్ని కమిటీ ప్రశంసించింది. ఈ సమావేశంలో పాల్గొన్న అన్ని సంస్థల ప్రతినిధులతో కమిటీ చర్చించింది. విశాఖపట్నం పోర్ట్ చేపట్టిన 1మిలియన్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కమిటీ అభినందించింది. మొక్కల పెంపకం వాటి పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలతో పాటు సామాజిక బాధ్యత కింద పోర్ట్ చేపడుతున్న కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. పోర్ట్ లో సామాజిక బాధ్యతలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ తో కలిసి అనేక పనులు నిర్వహించినట్లు పోర్ట్ చైర్ పర్సన్ వెల్లడించారు. ఇందుకోసం ఇప్పటివరకు 75 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు కమిటీకి వివరించారు. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అందించిన ఆతిథ్యం పట్ల రాజ్యసభ కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది.



RS PANEL REVIEWS PETITION ON CONSERVING DYING REIVERS AT VPA

# నదులను సంరక్షించాలి

## రాజ్యసభ సభ్యుల పిటిషన్స్ కమిటీ సమీక్షలో సభ్యుడు సుజీత్‌సింగ్



**ప్రభన్యూస్ - విశాఖపట్నం:** నదులను సంరక్షించాలని అలాగే వాటి పునరుద్ధరణకు పాటు పడాలని సభ్యుడు సుజీత్ సింగ్ కోరారు. విశాఖపట్నంలో రాజ్యసభ సభ్యుల పిటిషన్స్ కమిటీ సమీక్ష శనివారం జరిగింది. రాజ్యసభ సభ్యుడు సుజీత్ సింగ్ అధ్యక్షతన రాజ్యసభ సభ్యుల పిటిషన్స్ కమిటీ జరిపిన సమీక్షలో నదుల సంరక్షణ ప్రాధాన్యతను చర్చించారు. దేశ వ్యాప్తంగా అడుగంటిపోతున్న నదుల సంరక్షణ - పునరుద్ధరణ అంశంపై విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (విపిఎ)లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో హిందుస్థాన్ షిప్యార్డ్ లిమిటెడ్, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, ఏపి మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఏపి అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్, మినిస్ట్రీ ఆఫ్ పోర్ట్స్, షిప్పింగ్ వాటర్వేస్, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్, మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్మెంట్, గంగా నది పునరుద్ధరణ వంటి ప్రధాన సంస్థలు పాల్గొన్నాయి.ఈ సమావేశానికి ఆతిథ్యమిచ్చిన విశాఖపట్నం పోర్ట్ తరపున చైర్ పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు పోర్ట్ కార్యకలాపాలు సాధించిన విజయాలను కమిటీకి వివరించారు. వరల్డ్ బ్యాంక్ సిపిపిఐ 2023లో విశాఖపట్నం పోర్ట్ కు 19వ ర్యాంక్ కేటాయించిందనీ ఆయన తెలిపారు. ఈ ర్యాంక్ ను ఏ ప్రాతిపదికన ఇస్తారో అనే విషయాన్ని కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘనతను సాధించిన పోర్ట్ యాజమాన్యాన్ని కమిటీ ప్రశంసించింది. ఈసమావేశంలో పాల్గొన్న అన్ని సంస్థల ప్రతినిధులతో కమిటీ చర్చించింది. విశాఖపట్నం పోర్ట్ చేపట్టిన ఒక మిలియన్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కమిటీ అభినందించింది. మొక్కల పెంపకం వాటి పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలతో పాటు సామాజిక బాధ్యత కింద పోర్ట్ చేపడుతున్న కార్యకలాపాలను కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. పోర్ట్ లో సామాజిక బాధ్యతలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ తో కలిసి అనేక పనులు నిర్వహించినట్లు పోర్ట్ చైర్ పర్సన్ వెల్లడించారు. ఇందుకోసం ఇప్పటివరకు 75 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు కమిటీకి వివరించారు.విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అందించిన ఆతిథ్యం పట్ల రాజ్యసభ కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది.

RS PANEL REVIEWS PETITION ON CONSERVING DYING REIVERS AT VPA



# విశాఖ పోర్టుకు ప్రశంసలు

## నదుల సంరక్షణ, పునరుద్ధరణపై రాజ్యసభ సభ్యుల పిటిషన్స్ కమిటీ సమీక్ష

**విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం:** రాజ్యసభ సభ్యుల పిటిషన్స్ కమిటీ... నదుల సంరక్షణ, పునరుద్ధరణ పిటిషన్‌పై విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో శనివారం రాజ్యసభ సభ్యుడు సుజీత్ సింగ్ అధ్యక్ష తన సమీక్ష నిర్వహించారు. హిందుస్థాన్ షిప్‌యార్డ్, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్, ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఏపీ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మినిస్ట్రీ ఆఫ్ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్వేస్, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్, మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్‌మెంట్, గంగా నది పునరుద్ధరణ వంటి ప్రధాన సంస్థలు హాజరయ్యాయి. విశాఖ పోర్ట్ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు పోర్ట్ కార్యక లాపాలు... సాధించిన విజయాలను సీపీపీఐ... 2023లో విశాఖపట్నం పోర్ట్‌కు 19వ ర్యాంక్ కేటాయించింది. ఈ ర్యాంక్‌ను ఏ ప్రాతిపదికన ఇస్తారో అనే విషయాన్ని కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘనతను సాధించిన పోర్ట్ యాజమాన్యాన్ని కమిటీ ప్రశంసిం చింది. అన్ని సంస్థల ప్రతినిధులతో కమిటీ చర్చించింది. విశాఖ పోర్ట్ చేపట్టిన మిలియన్ మొక్కల పంపిణీని కమిటీ అభినందించింది. పెంపకం వాటి పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలతో పాటు సామాజిక బాధ్యత కింద పోర్ట్ చేపడుతున్న కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్‌తో కలిసి అనేక పనులు నిర్వహించినట్లు పోర్ట్ చైర్మన్ వెల్లడించారు. ఇప్పటివరకు రూ.75

RS PANEL REVIEWS PETITION ON CONSERVING DYING REIVERS AT VPA

# భావితరాల కోసం నదులను సంరక్షించాలి




**సమావేశంలో చర్చిస్తున్న కమిటీ ప్రతినిధులు**

సాక్షి, విశాఖపట్నం: భావితరాల కోసం నదులను సంరక్షించాల్సిన అవసరం ఉందని రాజ్యసభ పిటిషన్స్ కమిటీ సూచించింది. నదుల సంరక్షణ బాధ్యతను ప్రతి రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని కమిటీకి నేతృత్వం వహించిన సుజీత్ కోరారు. 'దేశవ్యాప్తంగా అడుగంటిపోతున్న నదుల సంరక్షణ–పునరుద్ధరణ'పై శనివారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో నగరంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హిందుస్థాన్ షిప్‌యార్డ్, స్టీల్ ప్లాంట్, ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏపీపీసీబీ, ఏపీ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మినిస్ట్రీ ఆఫ్ పోర్ట్స్, షిప్పింగ్–వాటర్‌వేస్, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్, మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్‌మెంట్, గంగా నది పునరుద్ధరణ తదితర సంస్థల ప్రతినిధులతో కమిటీ చర్చించింది. అనంతరం వరల్డ్ బ్యాంక్ సీపీపీఐ–2023లో 19వ ర్యాంకు సాధించిన విశాఖ పోర్టు చైర్మన్ డా.అంగముత్తును కమిటీ అభినందించింది. అలాగే మిలియన్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రశంసించింది.

RS PANEL REVIEWS PETITION ON CONSERVING DYING REIVERS AT VPA

# RS panel reviews petition on conserving dying rivers at VPA

**The Hindu Bureau**
VISAKHAPATNAM

The Rajya Sabha Committee on Petitions reviewed the status of a petition, Conserving & Revitalising the Dying Rivers across the Country, at the office of Visakhapatnam Port Authority (VPA) here on Saturday.

The committee is a forum for people to bring grievances against the government to Parliament.

The committee, chaired by Rajya Sabha member (BJD) Sujeet Kumar conducted the review in which representatives of various stakeholders participated.

VPA Chairman M. Angamuthu presented an overview of the port's operations and achievements. He also informed about the port's ranking 19th in the World Bank's Container Port Performance Index (CPPI) 2023.

Anna Salai, Chennai-600002 and Printed by S.D.T. Rao at 199/1 & 199/2, Industrial Park, IDA, Block D, Chinagantyada

RS PANEL REVIEWS PETITION ON CONSERVING DYING REIVERS AT VPA

# RS panel reviews petition on river revitalisation

**EXPRESS NEWS SERVICE**
@ Visakhapatnam

THE Rajya Sabha Committee on Petitions, headed by Sujeet Kumar, conducted a review at the Visakhapatnam Port Authority (VPA) on the petition regarding the conservation and revitalisation of dying rivers across India on Saturday.

The meeting brought together key stakeholders, including Hindustan Shipyard Limited, Rashtriya Ispat Nigam Limited, AP Mineral Development Corporation, AP Pollution Control Board, AP Agro Industries Development Corporation, Ministry of Ports, Shipping and Waterways, Ministry of Steel, and Ministry of Water Resources, River Development and Ganga Rejuvenation.



Hosting the review session, VPA Chairperson M Angamuthu provided the committee with an overview of the port's operations and recent achievements. VPA's impressive 19th rank in the World Bank's Container Port Performance Index (CPPI) for 2023 was also discussed. The review also included discussions on VPA's environmental and social initiatives. The committee lauded the Port's 'One Million Tree Plantation' campaign, seeking details on the survival rate of the planted trees. In response, Angamuthu shared that the initiative has seen a significant success.

The committee was briefed on VPA's corporate social responsibility (CSR) efforts. Angamuthu noted that VPA has allocated approximately ₹75 crore towards CSR activities in Vizag, including collaborative projects with the GVMC.